# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: తెలంగాణ | సంపుటి : 1 | సంచిక : 03 | సోమవారం 12-8-2024 | పేజీలు : 4 | వెల రూ.- 3


# సాటి ఉద్యోగి మాత్రమే సవాలు చేయగలరు

- సర్వీసు వివాదాలనుఇతరులు సవాలు చేయలేరు
- అలా దాఖలుచేసే రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదు
- సబంధంలేని మూడో వ్యక్తి రిట్ ద్వారా ప్రశ్నించజాలరు
- అభ్యంతరాలుంటే వాటిని తగిన వేదిక ముందు సవాలు చేసుకోవచ్చు
- తీర్పునిచ్చిన న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కె. మన్మథరావు
- శ్రీకృష్ణ గీత ఆశ్రమం ఈఓపై దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత



మరావతి **మన వెలుగు** ప్రభుత్వ సంస్థలో పనిచేయని, ఆ సంస్థ పరిపాలన వ్యవహారాలతో సంబంధంలేని ఏ వ్యక్తి అయినా కూడా ఆ సంస్థ కార్యకలాపాలను, అధికా రుల చర్యలను ప్రశ్నిస్తూ అధికరణ-226 కింద రిట్ పిటిషన్ దాఖలు చేయడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టంచేసింది. అలా దాఖలు చేసే రిట్ పిటిషన్‌కు ఎంతమాత్రం విచారణార్హత లేదని తేల్చిచెప్పింది. ఆ సంస్థ, ఆ అధికారి చర్యలపై అభ్యంతరాలుంటే వాటిని తగిన వేదికల ముందు సవాలు చేసుకో వచ్చునని సూచించింది.సర్వీసు వివాదాలను సాటి ఉద్యోగి మాత్రమే సవాలు చేయగలరని, సంబంధం లేని మూడో వ్యక్తి ప్రశ్నించజాలరని స్పష్టంచేసింది. వైఎస్సార్ కడప జిల్లా, ప్రొద్దుటూరులోని శ్రీకృష్ణ గీత ఆశ్రమం కార్యనిర్వహణాధికారి (ఈఓ) అయిన సి. శంకర బాలాజీని జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించడాన్ని సవాలు చేస్తూ ఎం. సురేష్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కుంభజడల మన్మథరావు ఇటీవల తీర్పు వెలువరించారు.

**ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించడం తగదు..**

ప్రొద్దుటూరుకు చెందిన సురేష్ శ్రీకృష్ణ గీత ఆశ్రమానికి చెందిన స్థలాన్ని లీజుకు తీసుకుని అందులో శారదా జూనియర్ కాలేజీ పేరుతో విద్యా సంస్థను నడుపుతున్నారు. ఆ ఆశ్రమానికి శంకర బాలాజీ ఈఓగా వ్యవహరిస్తున్నారు. ఇదే సమయంలో ఆయన్ను జిల్లా దేవాదాయశాఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు.

దీనిని సవాలుచేస్తూ సురేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ మన్మథరావు విచారణ జరిపారు. శంకర బాలాజీ రెండు పోస్టుల్లో కొనసాగడానికి వీల్లేదని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. అసిస్టెంట్ కమిషనర్‌గా శంకర బాలాజీ నియామకం చట్ట విరుద్ధమన్నారు.

**ఆ నియామకం పిటిషనర్‌కు సంబంధంలేనిది..**

అందరి వాదనలు విన్న న్యాయమూర్తి.. శ్రీకృష్ణ గీత ఆశ్రమం, దేవదాయ శాఖ పరిపాలన వ్యవహారాల్లో పిటిషనర్‌కు ఎలాంటి సంబంధంలేదన్నారు. శంకర్ బాలాజీని పూర్తిస్థాయి ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించడమన్నది పిటిషనర్‌కు సంబంధంలేని వ్యవహారమని తేల్చిచెప్పారు. అందువల్ల ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్‌గా శంకర్ బాలాజీ నియామకాన్ని ప్రశ్నించజాలరన్నారు. సురేష్ దాఖలు చేసిన ఈ వ్యాజ్యం కోర్టును విసిగించేదన్నారు. కాబట్టి.. సురేష్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని కొట్టేస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## రాష్ట్రానికి మరో రెండు రోజులు వర్ష సూచన..!



2వ

# సెబీ విశ్వసనీయతకు భంగం: రాహుల్

- జేపీసీ ఏర్పాటు చేసి నిగ్గు తేల్చాలి!
- సెబి చైర్‌పర్సన్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల మీద దర్యాప్తు జరపాలి
- మాధవి రాజీనామా చేయాలి: విపక్షాలు
- సుప్రీం సుమోటోగా స్వీకరించాలి: ఖర్గే   తక్షణం దర్యాప్తు జరిపించాలి: ఏచూరి
- ఆర్థిక వ్యవస్థల హైజాక్: ఆర్జేడీ
- ఇదంతా విదేశీ కుట్ర.. విపక్షాలు వారికి సహకరిస్తున్నాయి: బీజేపీ



న్యూఢిల్లీ, ఆగస్టు 11:**మన వెలుగు** సెబీ చైర్‌పర్సన్ మాధవి బుచ్, ఆమె భర్త ధావల్ బుచ్‌కు విదేశాల్లో ఉన్న అదానీ కంపెనీల్లో వాటాలు ఉన్నాయంటూ అమెరికా షార్ట్‌సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ తాజాగా చేసిన ఆరోపణలపై దర్యాప్తునకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని (జేపీసీ) ఏర్పాటు చేయాలని విపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి.స్వయంగా తన మీదే ఆరోపణలు వచ్చినందున మాధవి సెబీ చైర్‌పర్సన్ పదవి నుంచి వైదొలగాలని పేర్కొ న్నాయి. ఈ భారీ కుంభకోణంపై నిష్పక్షపాత దర్యాప్తు జరగనంతవరకూ ప్రధాని మోదీ.. ఏడు దశాబ్దాల కృషితో నిర్మించిన రాజ్యాంగబద్ధ సంస్థలను పక్కనపెట్టి తన స్నేహితుడిని కాపాడుకోవటానికి ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు కొనసాగుతూనే ఉంటాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు స్టాక్‌మార్కెట్ అక్రమాలపై దర్యాప్తు చేయాల్సిన సెబీపైనే ఆరోపణలు వచ్చాయి కాబట్టి, ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని, స్వీయ పర్యవేక్షణలో దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర ఆరోపణలు వచ్చిన దృష్ట్యా మాధవి బుచ్ తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ మేరకు ఖర్గే ఆదివారం 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు. అదానీపై సెబీ దర్యాప్తునకు సంబంధించి నెలకొన్న సందేహాన్నింటినీ తొలగించేలా కేంద్రప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఖర్గే డిమాండ్ చేశారు. '2023 జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో అదానీ కంపెనీలపై దర్యాప్తు జరిపిన సెబీ.. ఎక్కడా తప్పు జరగలేదంటూ సుప్రీంకోర్టుకు తెలిపింది. కానీ, తాజాగా సెబీ చీఫ్‌తోనే క్విడ్ ప్రో కో జరిగినట్లుగా వెల్లడైంది.

సెబీపై నమ్మకంతో తమ కష్టార్జితాన్ని స్టాక్‌మార్కెట్లో పెడుతున్న చిన్న, మధ్యస్థాయి ఇన్వెస్టర్లను కాపాడాలి. జేపీసీని ఏర్పాటు చేసి ఈ స్కాంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి' అని డిమాండ్ చేశారు.సెబీ చైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో ఆ సంస్థ విశ్వసనీయత తీవ్రంగా దెబ్బతిన్నదని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. స్టాక్‌మార్కెట్లో తమ కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టిన చిన్న, మధ్య స్థాయి మదుపరులు నష్టపోతే దానికి మోదీ, సెబీ చైర్‌పర్సన్, గౌతమ్ అదానీ బాధ్యత వహిస్తారా అని నిలదీశారు. జేపీసీ దర్యాప్తునకు మోదీ ఎందుకంత భయపడుతున్నారని ప్రశ్నించారు.

## బంగ్లాదేశ్‌లో ఇలాంటి పరిస్థితికి అమెరికానే కారణం



2వ

## మధ్యప్రదేశ్‌లో కూలిపోయిన ట్రైనీ విమానం



2వ

# ఫార్మా కంపెనీలకు భూములియ్యం

- కొడంగల్ రైతుల ఆందోళన ఉధృతం ఐటీ, టెక్స్‌టైల్, ఈవీ పరిశ్రమలు తేవాలంటున్న రైతన్నలు
- హకీంపేటలో భూబాధితుల ధర్నా.. తరలివచ్చిన అన్నదాతలు భూముల కోసం రేవంత్ కుటుంబం
- బెదిరిస్తున్నదంటూ ఆరోపణ
- కేటీఆర్‌ను కలిసి తమ పోరాటానికి మద్దతివ్వాలని రైతుల వినతి
- ప్రజా ప్రయోజనాలను కాంగ్రెస్ సర్కారు దెబ్బతీస్తే సహించం
- రైతుల పక్షాన పోరాడుతాం.. మాజీ ఎమ్మెల్యే పట్నం హెచ్చరిక



కొడంగల్, ఆగస్టు 11:నేటి **మన వెలుగు** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో 'కొడంగల్-నారాయణపేట' ఎత్తిపోతల పథకం ముసుగులో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీలకు భూములు ఇచ్చేది లేదని రైతులు స్పష్టంచేశారు. తమ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన పేరుతో సాగు భూములను గుంజుకుని కాలుష్యం వెదజల్లే ఫార్మా కంపెనీలకు కట్టబెట్టేందుకు ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై బాధిత రైతులు ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి సమస్యను వివరించిన విషయం తెలిసిందే. కొడంగల్ ప్రజలకు హాని కలిగించే ఫార్మా కంపెనీల ఏర్పాటు నిర్ణయాన్ని సర్కారు వెనక్కి తీసుకోవాలని రైతులు రోజురోజుకూ ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు.అందులో భాగంగానే ఆదివారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేటలో ఫార్మా కంపెనీ భూబాధిత రైతులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి కలలుకంటున్న కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం నియోజకవర్గ రైతుల కోసమా? లేక ఫార్మా కంపెనీల కోసమా? అంటూ ప్రశ్నించారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 12 ఆగష్టు 2024

# దువ్వాడ ఎపిసోడ్‌లో ట్విస్ట్..

## లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద మాధురి కారు బోల్తా



పలాస: వైకాపా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఎపిసోడ్‌లో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. శ్రీనివాస్ వ్యవహారంపై గత కొన్ని రోజులుగా ఆయన భార్య వాణి తీవ్ర ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం టెక్కలి వైకాపా నాయకురాలు, దువ్వాడ శ్రీనివాస్ స్నేహితురాలు దివ్వెల మాధురి కారు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రమాదమా? ఆత్మహత్యాయత్నమా? అనే కోణంలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పలాస మండలం లక్ష్మీపురం టోల్‌గేట్ సమీపంలో ఆగి ఉన్న కారును మాధురి కారు ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆమెకు గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల సాయంతో ఆమెను పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రమాద సమయంలో ఆమె జూమ్ కాల్ మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. వైకాపా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను వ్యవహారంలో ఆమె పేరు ఇటీవల చర్చనీయాంశమైంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత తన భర్త మాధురితోనే ఉంటూ, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన భార్య, టెక్కలి జడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాధురి మీడియాతో మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా తనపై ట్రోల్ చేస్తున్న వార్తలకు తీవ్ర మనస్తాపానికి గురైనట్టు చెప్పారు. డిప్రెషన్‌లో ఉన్నానని, ఆత్మహత్య చేసుకునేందుకే ఇంటి నుంచి బయటకు వచ్చినట్టు మాధురి తెలిపారు.

# వాగులో కొట్టుకుపోయిన కారు..


## ఒకే కుటుంబంలో ఏడుగురి మృత్యువాత

హొషియార్‌పుర్: పంజాబ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పెళ్లి వేడుకకు కారులో బయల్దేరిన ఓ కుటుంబం తిరిగిరాని లోకాలకు వెళ్లింది. భారీ వర్షాల నేపథ్యంలో ఉప్పొంగి ప్రవహిస్తున్న ఓ వాగులో ఎస్‌యూవీ వాహనం కొట్టుకుపోవడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతిచెందగా.. ముగ్గురు గల్లంతయ్యారు. ఈ ఘటనతో వారి స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని మెహత్‌పూర్ సమీపంలోని డెహ్రా నుంచి పంజాబ్‌లోని ఎస్‌బీఎస్ నగర్‌లోని మెహ్రోవాల్ గ్రామంలో జరిగే వివాహ వేడుకకు వెళ్తుండగా ఈ విషాదం చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు.

క్రికెట్ ఆడుతుండగా విద్యుదాఘాతం.. విద్యార్థి మృతి

జైజోన్ అనే ప్రాంతంలో ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులో కారు కొట్టుకుపోయింది. ప్రమాద సమయంలో డ్రైవర్‌తో పాటు మొత్తం 10 మంది కారులో ఉన్నారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందినవారు కావడం మరింత విషాదకరం. స్థానికులు ఒకరిని రక్షించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై డీఎస్పీ జాగిర్ సింగ్ మాట్లాడుతూ.. ఏడుగురి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నట్లు వెల్లడించారు. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# మధ్యప్రదేశ్‌లో కూలిపోయిన ట్రైనీ విమానం



భోపాల్: మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో ప్రైవేట్ ఏవియేషన్ అకాడమీకి చెందిన ట్రైనీ విమానం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు గాయపడినట్లు పోలీసు అధికారులు తెలిపారు.రెండు సీట్లున్న సెస్నా 152 విమానం ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు కూలిపోయింది. సుమారు 40 నిమిషాల పాటు గాలిలో ఉన్న విమానం ఇంజన్ వైఫల్యం కారణంగా కూలిపోయినట్లు గుణ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ దిలీప్ రాజోరియా వెల్లడించారు.విమానంలో ఉన్న ఇద్దరు పైలట్లకు గాయాలయ్యాయి. గాయపడిన పైలట్లను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే టెస్టింగ్, నిర్వహణ కోసం కొన్ని రోజుల క్రితం పలు విమానాలు ఇక్కడికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. విమానం కూలిపోవటంపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఆక్వా, మెరైన్ ఫిషింగ్ వర్సిటీ ఏర్పాటు చేయాలి: మంత్రి రవీంద్ర

మచిలీపట్నం: మడ అడవుల పెంపకానికి సహకరించాలని కేంద్ర బృందాన్ని కోరినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలో ఆక్వా, మెరైన్ ఫిషింగ్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరామన్నారు.కృష్ణా జిల్లా గిలకలదిండిలో ఫిషింగ్ హార్బర్ పనులను కేంద్ర పర్యావరణ, మత్స్యశాఖ అధికారులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆక్వా, మత్స్య పరిశ్రమ సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు.మచిలీపట్నంలో ఆక్వా, మెరైన్ ఫిషింగ్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సముద్ర తీరం వెంబడి జాతీయ రహదారి నిర్మించాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరతామన్నారు.

# 2025-26 నాటికి ఇదే లక్ష్యం: అమిత్ షా



ఫ్యూయెల్ (పెట్రోల్, డీజిల్) వాడకాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలు ఉత్పత్తిని ప్రోత్సహించడం చేస్తోంది.కేంద్ర మంత్రి 'నితిన్ గడ్కరీ' హైడ్రోజన్ వాహనాలను ఉత్పత్తి చేయాలని కంపెనీలకు చెబుతున్నారు. అంతే కాకుండా ఇథనాల్ వాడకాన్ని పెంచాలని సూచిస్తున్నారు. ఇప్పుడు కేంద్ర హోం మంత్రి 'అమిత్ షా' కూడా ఇథనాల్ ఉత్పత్తిని పెంచాలని కోరుతున్నారు.

మోదీ ప్రభుత్వం 2025-26 నాటికి 20 శాతం ఇథనాల్‌ను కలపాలనే లక్ష్యాన్ని సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం అన్నారు. ఇథనాల్ ఉత్పత్తి పెరిగితే ముడిచమురు దిగుమతి తగ్గుతుందని అమిత్ షా చెప్పారు. దీనికోసం చక్కెర మిల్లులు ఇథనాల్‌ను ఉత్పత్తి చేయాలని కోరారు.పెట్రోల్ వినియోగం తగ్గితే.. పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ షుగర్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో అమిత్ షా అన్నారు. దాదాపు 5000 కోట్ల లీటర్ల పెట్రోలుకు వెయ్యి కోట్ల లీటర్ల ఇథనాల్ అవసరం ఉంటుందని కూడా ఆయన చెప్పారు.ఇథనాల్‌ను కలపడం వల్ల పర్యావరణం మెరుగుపడటమే కాకుండా.. చక్కెర మిల్లుల లాభాలు పెరగడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అమిత్ షా అన్నారు. ఇథనాల్ ఉత్పత్తిపైన ప్రతి 3 నెలలకు ఒకసారి సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటామని, మంత్రుల బృందం ద్వారా ఇథనాల్ మిశ్రమాన్ని ప్రధానమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తారని షా అన్నారు.

# మణిపూర్‌లో బాంబు పేలుడు..

## మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతి

ఇంపాల్: ఈశాన్య రాష్ట్రంలో మణిపూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. మణిపూర్‌లో బాంబు పేలుడు ఘటనలో మాజీ ఎమ్మెల్యే భార్య మృతిచెందారు. మరోవైపు.. తెంగ్నౌపాల్ జిల్లాలో ఉగ్రవాదులకు, గ్రామ వాలంటీర్లకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు.వివరాల ప్రకారం.. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పి జిల్లాలో బాంబు పేలుడు ఘటన చోటు చేసుకుంది. శనివారం రాత్రి సైకుల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే యమ్‌థాంగ్ హౌకిప్ ఇంటి పక్కనే బాంబు పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఘటనలో హౌకిప్ రెండో భార్య సపం చారుబాలా తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. అయితే, పేలుడు ఘటన సమయంలో హౌకిప్ కూడా ఇంట్లోనే ఉన్నప్పటికీ ఆయనకు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.ఇదిలా ఉండగా.. తాజాగా మణిపూర్‌లోని తెంగ్నౌపాల్ జిల్లాలో ఉగ్రవాదులకు ,గ్రామ వాలంటీర్లకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మరణించారు. యునైటెడ్ కుకీ లిబరేషన్ ఫ్రంట్‌కు చెందిన ఒక ఉగ్రవాది, ముగ్గురు గ్రామ వాలంటీర్లు శుక్రవారం మోల్నోమ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో



మరణించారు. కాగా గత ఏడాది మే నుండి మణిపూర్‌లోని ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయిటీస్ , పక్కనే ఉన్న కొండల ఆధారిత కుకీల మధ్య జరిగిన జాతి హింసలో వందల సంఖ్యలో ప్రజలు మరణించిన విషయం తెలిసిందే.

# బంగ్లాదేశ్‌లో ఇలాంటి పరిస్థితికి అమెరికానే కారణం



బంగ్లాదేశ్‌లో అల్లర్ల వేళ అక్కడ అలాంటి పరిస్థితులకు గల కారణాలను వెల్లడించారు బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా. బంగ్లాదేశ్‌లో తమ ప్రభుత్వం పడిపోవడానికి అమెరికానే కారణమని ఆమె సంచలన ఆరోపణలు చేశారు.బంగాళాఖాతంలో ఉన్న సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికాకు ఇవ్వనందుకే ఈ పరిస్థితి నెలకొందని హసీనా చెప్పుకొచ్చారు.కాగా, మాజీ ప్రధాని షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను వీడిన తర్వాత మొదటిసారిగా మాట్లాడారు. తాజాగా షేక్ హసీనా మీడియా సంస్థతో కీలక విషయాలను వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో తమ ప్రభుత్వ పతనానికి అమెరికానే కారణమని ఆరోపించారు. బంగాళాఖాతంలో అమెరికా ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తోందన్నారు. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న తాను అడ్డుకోవడంతోనే అమెరికా ఈ పన్నాగం పన్నినట్లు చెప్పుకొచ్చారు. ఇక, బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికాకు తాను అప్పగించనందుకే ఇలా అల్లర్లకు ప్రేరేపించినట్టు తెలిపారు. బంగ్లాదేశ్ విద్యార్థుల మృతదేహాలపై కొందరు అధికారంలోకి రావాలని కోరుకున్నారని.. కానీ దానికి తాను అంగీకరించలేదని షేక్ హసీనా స్పష్టం చేశారు. అలాగే, బంగ్లాదేశ్‌లో విద్యార్థుల మరణాలను చూడలేకనే రాజీనామా చేసినట్టు స్పష్టం చేశారు. ఒకవేళ తాను గనుక అమెరికాకు సెయింట్ మార్టిన్ దీవులను అప్పగించి ఉంటే ఇప్పుడు పరిస్థితులు మరోలా ఉండేదని అన్నారు. ఇదే సమయంలో ఛాందసవాదుల వల్ల బంగ్లాదేశ్ వాసులు తప్పుదోవ పట్టవద్దని విజ్ఞప్తి చేశారు. శాంతిని పెంపొందించాలని కోరారు. తాను అక్కడే ఉంటే మరింత విద్యార్థులు చనిపోయేవారిని ఆమె తెలిపారు. అందుకే దేశం విడిచి వెళ్లిపోయినట్టు స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా.. బంగ్లాదేశ్‌లో ఆందోళనలు పీక్ స్టేజ్ చేరుకోవడంతో నిరసనకారులు షేక్ హసీనా అధికారిక నివాసాన్ని ముట్టడించడంతో షేక్ హసీనా దేశాన్ని వీడారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్‌లో భారత్‌కు చేరుకున్నారు. ప్రస్తుతం షేక్ హసీనా ఇండియాలోనే ఉన్నారు. ఇతర దేశాల్లో ఆశ్రయం దొరక్కపోవడంతో ఢిల్లీలోనే ఉంటున్నారు.

# వాష్‌రూం చెత్తబుట్టలో ఫోన్..

## ఫ్లైట్ మోడ్‌లో పెట్టి కెమెరా ఆన్ చేసి..!

బెంగళూరు: బెంగళూరులోని ఓ ప్రముఖ కాఫీ షాపులో పనిచేస్తున్న ఓ వ్యక్తి అత్యంత నీచమైన చర్యకు పాల్పడ్డాడు. మహిళల వాష్‌రూమ్‌లో ఉన్న చెత్తబుట్టలో సెల్‌ఫోన్‌ను ఉంచాడు.దాన్ని ఫ్లైట్ మోడ్‌లో ఉంచి కెమెరాను ఆన్ చేసి పెట్టాడు. దీన్ని గమనించిన ఓ మహిళ అక్కడున్న యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు.దాదాపు రెండు గంటల నుంచి కెమెరా రికార్డింగ్ మోడ్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఫోన్‌ను చెత్తబుట్టలోని ఓ సంచిలో చాలా జాగ్రత్తగా అమర్చినట్లు సదరు మహిళ తెలిపారు. కెమెరాకు ఏమీ అడ్డు రాకుండా సంచికి చిన్న రంధ్రం చేసి టాయిలెట్ సీట్ దిశగా ఉంచారని వివరించారు. ఈ వ్యవహారాన్ని గ్యాంగ్స్ ఆఫ్ సినీపుర్ పేరిట ఉన్న ఓ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. ఈ ఉదంతం ఓ ప్రముఖ కాఫీ విక్రయశాలలో జరిగినట్లు తెలిపారు. ఎంత ఫేమస్ అయిన సంస్థలైనా మహిళలు జాగ్రత్తగా ఉండాలని




సూచించారు.దీనిపై సదరు కాఫీ విక్రయ సంస్థ స్పందించింది. జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేసింది. తమ ఔట్‌లెట్లలో ఇలాంటి దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని పేర్కొంది. సదరు వ్యక్తిని వెంటనే ఉద్యోగంలో నుంచి తీసేసినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా ఔట్‌లెట్లు ఉండడం గమనార్హం. ఈ విషయం పోలీసుల దృష్టికి రావటంతో సదరు వ్యక్తిని అరెస్టు చేశారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 12 ఆగస్టు 2024

# నేటి నుంచి ప్రజలకు అందుబాటులో నూతన జిల్లా పోలీస్ కార్యాలయం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
నేటి నుంచి ప్రజలకు అందుబాటులో నూతన జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నిర్మించిన పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

# యువ రైతులను అభినందించిన కోరుట్ల ఎమ్మెల్యే





మెట్ పల్లి రూరల్, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
మెట్ పల్లి మండలం రామారావుపల్లె గ్రామానికి చెందిన విల్లసాగరపు గంగాధర్, ఇంద్రాల రత్నాకర్ అనే యువ రైతులు తమ యొక్క కేజీ విల్ ట్రాక్టర్ ని రోడ్ పాడవు తుందనే ఉద్దేశ్యంతో మరో ట్రాక్టర్ సహాయంతో ఆ యొక్క కేజీ వీల్ ట్రాక్టర్ ని రోడ్డు దాటించడం ఆదివారం చూసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వారి వద్దకు వెళ్లి అభినందించారు. రోడ్ పాడవుతుందని సామాజిక బాధ్యతతో వాళ్లు ఇలా రోడ్ దాటించడం చూసి ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ధనం వృధా కాకుండా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, వీరిని చూస్తే చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ మధ్యలో ఏ రోడ్డు చూసిన కేజీవీళ్లతో పాడైపోతున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేసారు. గత 10 సంవత్సరాలలో బీఆర్ఏస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో సుమారు 500 కోట్లతో అన్ని రోడ్లను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని రోడ్డు పాడవకుండా వారి యొక్క కేజీ వీల్ ట్రాక్టర్స్ ని ఇలా రోడ్డు దాటియాలని ఎమ్మెల్యే రైతులను కోరారు.

# ఫార్మా కంపెనీ రైతులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే





కొడంగల్, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల్ మండలంలో అభివృద్ధి పేరుతో రైతులు,పేదల భూములు లాక్కోవడాన్ని వెంటనే ఆపాలని పేదల భూములు తీసుకోకుండా ఏ ప్రాంతంలో ఎటువంటి నష్టం లేని కంపెనీలు పెట్టి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఫార్మ కంపెనీ పేరుతో హకింపేట్-505, పోలేపల్లి- 130ఎకరాలు, లగచర్ల, పులిచర్ల లలో తాండ,రోటిబండా తాండలో 643ఎకరాలు మొత్తం 1274 ఎకరాలు సేకరించడానికి ఇప్పటికే నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేయడం జరిగిందని, రైతులు,పేదల సమ్మతి లేకుండా బలవంతంగా భూ సేకరణ చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలకు ,రైతు,వ్యతిరేక విధానాలు ప్రభుత్వము అవలంభిస్తుందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొడంగల్ నియోజ కవర్గంలో 1154 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి అన్యక్రాంతమైందని,కానీ అధికార యంత్రాంగం అట్టి భూముల జోలికి పోకుండా పేదల, సన్నకారు,చిన్న కారు రైతులకు అన్యాయం చేస్తున్నారని, దాంతో పాటు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్డ్ భూములలో సాగులో ఉన్న సాగుదారులకు పట్టా పాస్ బుక్ లో ఇవ్వాలని, ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని భవిష్యత్తులో పేదల భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రణాళిక రూపొందించి పోరాటాలకు సన్నదం కావడానికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమ్‌లు,మధుసూదన్ యాదవ్, నరేష్ గౌడ్ ,మల్లేష్, నర్సిములు, బసప్ప, మణికంఠ గౌడ్, నారాయణ, వెంకటయ్య, శివకుమార్, గోపాల్ నాయక్ భూ బాధితులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దద్దమ్మ ఎవరో.. దమ్మున్న నాయకుడు ఎవరో కరీంనగర్ ప్రజలకు తెలుసు

**- అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడే ఫైటర్ బండి సంజయ్**

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
కరీంనగర్ జిల్లా పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు వేలిచాల రాజేందర్ రావు తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మల్యాల మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల పైన కనీస అవగా హన లేని కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు ఇప్పటికే పురోగతిలో ఉన్న పనులను కూడా మంజూరు చేయాలంటూ మాట్లాడడం విడ్డూరమన్నారు. మనోహరాబాద్ నుంచి సిద్దిపేటకు రైల్వే లైన్ పూర్తయి ప్యాసింజర్ మరియు గూడ్స్ రైలు నడుస్తున్నాయని సిద్దిపేట నుంచి సిరిసిల్ల కరీంనగర్ వరకు ఉన్న 75 కిలోమీటర్ల రైల్వే లైన్ కు ఎర్త్ వర్క్ శరవేగంగా నడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 250 ఎకరాల భూమి మరియు రైల్వే పనులకు తన వాటా ధనాన్ని చెల్లించాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇచ్చినట్లయితే 18 నెలల్లో సికింద్రాబాద్ నుంచి కరీంనగర్ కు రైలు కూత వేపిస్తామని ఆయన చాలెంజ్ చేశారు. కొండగట్టు పుణ్య క్షేత్రానికి ఇప్పటికే రైల్వే లైన్ ఉన్నదని జగిత్యాల నుంచి కొండగట్టు మీదుగా నాలుగు వరసల జాతీయ రహదారి కూడా మంజురై భూసేకరణ , టెండర్లు జరుగుతున్న విషయం రాజేందర్ రావు కి తెలియకపోవడం శోచనీయమని ఆయన ఎద్దేవా చేశారు .60 సంవత్సరాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ హయాంలో మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయలేదని, కొండగట్టుకు జాతీయ రహదారి నిర్మించ లేకపోయారని కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల్లో చేయలేని పనిని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరు సంవత్సరాల్లో చేసి చూపించారని దద్దమ్మ ఎవరో దమ్మున్న నాయకుడు ఎవరో రాజేందర్ రావు ఆత్మ విమర్శ చేసుకో వాలన్నారు. 30 సంవత్సరాలుగా వరుసగా ప్రజాప్రతినిధిగా అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా కౌన్సిలర్ గా కార్పొరేటర్ గా రెండుసార్లు ఎంపీగా నిరంతరాయంగా గెలుస్తున్న బండి సంజయ్ కుమార్ దమ్మున్న నాయకుడని ఏ పార్టీకి గుర్తు పైన నిలబడ్డప్పటికీ ప్రతిసారి ఓడిపోయిన వ్యక్తి వెలిశాల రాజేందర్ రావు అని ఆయన దుయ్యబట్టారు. జూదశాలలు , పానశాలలు క్లబ్బులు, పబ్బులు నడిపిన రాజేందర్ రావు కి నియోజకవర్గ విషయాలపై కనీస అవగాహన లేదని రుజువు చేసుకున్నారని, 6000 కోట్లతో జగిత్యాల నుంచి ఖమ్మం వరకు జాతీయ రహదారి నెంబర్ 5 6 3, 6500 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారం, 1100 కోట్ల విలువైన హసన్పర్తి కరీంనగర్ రైల్వే లైన్ నిర్మాణం కొరకు ఫైనల్ లొకేషన్స్ సర్వే కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం ఏటా 100 కోట్లు, వందల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రధానమంత్రి సడక్ యోజన , మండల కేంద్రం నుంచి మండల కేంద్రానికి డబుల్ రోడ్ల నిర్మాణం కు నిధులు అత్యధికంగా మంజూరు చేయించిన ఘనత బండి సంజయ్ కుమార్ దని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నూతనంగా మాల్కాజ్ గిరి నుంచి భద్రాద్రి రామయ్య పాదాల చెంతకు రైల్వే లైన్ మంజూరు చేపిస్తే ఉడుక్కొని బండి సంజయ్ కుమార్ పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు
గుండె వెంకటేష్, మల్యాల మండల బిజెపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెబ్ సోదాలలో భారీగా తెలంగాణ మద్యం స్వాధీనం



జగ్గయ్యపేట, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద ఆదివారం జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు నిర్వహించిన సోదాలలో భారీ ఎత్తున తెలంగాణ మద్యంను స్వాధీనం చేసుకున్నారు.గుంటూరు నగరం కు చెందిన జల్లెడ మణికంఠ మరియు షేక్ ఇలియాస్ అనే వ్యక్తులు తెలంగాణ రాష్ట్రంలోని రామాపురం క్రాస్ రోడ్ లో ఉన్న పలు మద్యం దుకాణాలు నుండి ఒక్కొక్కటి 750 మిల్లి లీటర్ల పరిమాణం గల 163 బాటిల్స్ అనగా 122.25 లీటర్ల మెన్షన్ హౌస్ బ్రాందీని కొనుగోలు చేసి బజాజ్ ప్యాసింజర్ ఆటోలో తరలిస్తుండగా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ గుంటూరు నగరంలో మద్యం సీసాలను అధిక ధరకు విక్రయించడంతో పాటు తమ యొక్క స్మార్ట్ ఫోన్స్ ద్వారా మద్యంకు సంబం ధించి ఆర్డర్స్ తీసుకొని సరఫరా చేస్తుంటారని దర్యాప్తులో తెలియ వచ్చింది. స్వాధీనం చేసుకున్న మొత్తం మద్యం విలువ 1,12470-/- రూపాయలు ఉంటుంది. ఈ కేసులో 163 (ఒక్కొక్కటి 750 మిల్లీలీటర్లు) తెలంగాణ మద్యం సీసాలు (122.25 లీటర్ల) తోపాటు ఒక ఆటో రెండు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు మద్యం రవాణా చెస్తే కఠిన చర్యలు తప్పవని జగ్గయ్యపేట స్పెషల్ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో చురుకుగా వ్యవహరించిన జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ కానిస్టేబుల్ ఎస్ కిషోర్ బాబును ఇన్స్పెక్టర్ అభినందించారు.

# అక్రమ కట్టడాలపై పోలీస్ కమిషనర్ రంగనాథ్ ఉక్కుపాదం



హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు : 11
హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉక్కుపాదం మోపుతు న్నారు. తాజాగా చందా నగర్ పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ లో అక్రమ నిర్మాణా లను హైడ్రా అధికారులు ఆదివారం కూల్చివేస్తున్నారు.వైశా నగర్ లోని ప్రభుత్వ భూమిలో మూడు అక్రమ నిర్మాణాలను గుర్తించిన హైడ్రా, భారీ బిల్డింగ్ లను జేసిబితో లతో నేలమట్టం చేస్తోంది. శనివారం ఉదయం నుంచి మొదలైన కూల్చివేతలు ఆదివారం సైతం కొనసా గుతున్నాయి. కూల్చివేత టైమ్ లో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా అధికారులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. దాదాపు 18 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బూామ్రు ఖుద్దీన్ దవాళ్ చెరువులో అధికారుల నిర్లక్ష్యంతో బఫర్ జోన్లలో నిర్మాణాలు జోరందుకున్నాయి. దాదాపు 10 ఎకరాల చెరువు భూమిని కబ్జా చేసినట్లు గుర్తించారు. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, మొత్తం 20 ప్రహరీలు, 6 నిర్మాణాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కూల్చి వేతలు చేపట్టారు. బహదూర్‌పురా ఎమ్మెల్యే ముబిన్ కూల్చి వేతలను నిలిపివేయాలని హైడ్రా సిబ్బందిని అడ్డుకోగా, పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 12 ఆగష్టు 2024

# దద్దమ్మ ఎవరో.. దమ్మున్న నాయకుడు ఎవరో కరీంనగర్ ప్రజలకు తెలుసు

## • అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడే ఫైటర్ బండి సంజయ్

## • బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

కరీంనగర్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
కరీంనగర్ జిల్లా పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు వేలిచాల రాజేందర్ రావు తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని
బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మల్యాల మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల పైన కనీస అవగా హన లేని కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు ఇప్పటికే పురోగతిలో ఉన్న పనులను కూడా మంజూరు చేయాలంటూ మాట్లాడడం విడ్డూరమన్నారు. మనోహ రాబాద్ నుంచి సిద్దిపేటకు రైల్వే లైన్ పూర్తయి ప్యాసింజర్ మరియు గూడ్స్ రైలు నడుస్తున్నాయని సిద్దిపేట నుంచి సిరిసిల్ల కరీంనగర్ వరకు ఉన్న 75 కిలోమీటర్ల రైల్వే లైన్ కు ఎర్త్ వర్క్ శరవేగంగా నడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 250 ఎకరాల భూమి మరియు రైల్వే పనులకు తన వాటా ధనాన్ని చెల్లించాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇచ్చినట్లయితే 18 నెలల్లో సికింద్రాబాద్ నుంచి కరీంనగర్ కు రైలు కూత వేపిస్తామని ఆయన చాలెంజ్ చేశారు. కొండగట్టు పుణ్య క్షేత్రానికి ఇప్పటికే రైల్వే లైన్ ఉన్నదని జగిత్యాల నుంచి కొండగట్టు మీదుగా నాలుగు వరసల జాతీయ రహదారి కూడా మంజూరై భూసేకరణ , టెండర్లు జరుగుతున్న విషయం రాజేందర్ రావు కి తెలియకపోవడం శోచనీయమని ఆయన ఎద్దేవా చేశారు .60 సంవత్సరాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ హయాంలో మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయలేదని, కొండగట్టుకు జాతీయ రహదారి నిర్మించ లేకపోయారని కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల్లో చేయలేని పనిని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరు సంవత్సరాల్లో చేసి చూపించారని దద్దమ్మ ఎవరో దమ్మున్న నాయకుడు ఎవరో రాజేందర్ రావు ఆత్మ విమర్శ చేసుకో వాలన్నారు. 30 సంవత్సరాలుగా వరుసగా ప్రజాప్రతినిధిగా అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా కౌన్సిలర్ గా కార్పొరేటర్ గా రెండుసార్లు ఎంపీగా నిరంతరాయంగా గెలుస్తున్న బండి సంజయ్ కుమార్ దమ్మున్న నాయకుడని ఏ పార్టీకి గుర్తు పైన నిలబడ్డప్పటికీ ప్రతిసారి ఓడిపోయిన వ్యక్తి వెలిశాల రాజేందర్ రావు అని ఆయన దుయ్యబట్టారు. జూదశాలలు , పానశాలలు క్లబ్బులు, పబ్బులు నడిపిన రాజేందర్ రావు కి నియోజకవర్గ విషయాలపై కనీస అవగాహన లేదని రుజువు చేసుకున్నారని, 6000 కోట్లతో జగిత్యాల నుంచి ఖమ్మం వరకు జాతీయ రహదారి నెంబర్ 5 6 3, 6500 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారం, 1100 కోట్ల విలువైన హసన్పర్తి కరీంనగర్ రైల్వే లైన్ నిర్మాణం కొరకు ఫైనల్ లొకేషన్స్ సర్వే కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం ఏటా 100 కోట్లు, వందల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రధానమంత్రి సడక్ యోజన , మండల కేంద్రం నుంచి



మండల కేంద్రానికి డబుల్ రోడ్ల నిర్మాణం కు నిధులు అత్యధికంగా మంజూరు చేయించిన ఘనత బండి సంజయ్ కుమార్ దని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నూతనంగా మాల్కాజ్ గిరి నుంచి భద్రాద్రి రామయ్య పాదాల చెంతకు రైల్వే లైన్ మంజూరు చేపిస్తే ఉడుక్కొని బండి సంజయ్ కుమార్ పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులుగుండె వెంకటేష్, మల్యాల మండల బిజెపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటన ముగించుకొని సౌత్ కొరియాలో అడుగుపెట్టిన రేవంత్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం చేపట్టిన విదేశీ పర్యటన విజయవంతంగా సాగుతోంది.ప్రస్తుతం ఆయన అమెరికా పర్యటన ముగించుకొని సౌత్ కొరియాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అడుగుపెట్టారు. పది రోజుల ప్రణాళికలో భాగంగా ఏడు రోజుల పాటు అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు. రేవంత్‌తో పాటు సౌత్ కొరియాకు మంత్రి శ్రీధర్ బాబు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి సైతం వెళ్లారు. అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసినట్లు రేవంత్ పేర్కొన్నారు. అమెరికాకు సరికొత్త తెలంగాణను పరిచయం చేశామని రేవంత్ తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన భారీ అమెరికా కంపెనీలు ముందుకొచ్చాయని తెలిపారు.మొత్తంగా19 అంతర్జాతీయ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు అంగీకారం తెలిపాయన్నారు. ఈ క్రమంలోనే అమెరికాలోని ఆయా కంపెనీలతో చర్చలు, ఏంఓయూలు చేశారు. అమెరికా పర్యటనలో రాష్ట్రానికి **31,532** కోట్ల పెట్టుబడులు, **30, 750** కొత్త ఉద్యోగాలు వచ్చినట్టు రేవంత్ వెల్లడించారు. అమెరికా వేదికగా సీఎం రేవంత్ తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించడం, హైదరాబాద్‌లో నాలుగో నగరం అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులను వివరించడంపై మంచి స్పందన లభించింది. ప్రతిష్టాత్మాకంగా తీసుకున్న ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణకి పారిశ్రామిక వేత్తల నుంచి మద్దతు లభించిందన్నారు. అమెరికా పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ సంతృప్తి వ్యక్తం చేశారు.
కాగా, ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందన్నారు. ఇక నేటి నుంచి రేవంత్ రెడ్డి సౌత్ కొరియాలో పర్యటించనున్నారు. యూయూ ఫార్మా కంపెనీ ప్రతినిధులతో సీఎం భేటీ కానున్నారు. కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీ ప్రతినిధులతో బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఎల్ఎస్ హోల్డింగ్స్ కంపెనీతో సమావేశంలో పాల్గొననున్నారు. హ్యుందాయ్ మోటార్స్ సీనియర్ లీడర్షిప్ తో భేటీ కానున్నారు. వాటర్ సర్క్యులేషన్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్ జనరల్‌తో భేటీ కానున్నారు. సౌత్ కొరియా వాటర్ సిస్టం పరిశీలన కోసం సైట్ విజిట్ చేయనున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి కొరియా హెరాల్డ్‌కి ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఆదివారం బూత్ స్థాయిలో నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ....జాతి ఐక్యత సమగ్రత పట్ల నిబద్ధతతో గత కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలందరితో పాటు పార్టీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా హర్ ఘర్ తిరంగా తిరంగా యాత్రను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు తిరంగ యాత్రలు, బైక్ ర్యాలీలు, సామూహిక జాతీయ గీతాలాపన, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు నిర్వహించు కోవాలని, చిన్న ఇల్లు పెద్ద ఇల్లు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మగౌరవంతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి త్రివర్ణ పతాకం గొప్పతనాన్ని ఇనుమడింప చేయడానికి హర్ ఘర్ తిరంగ అభియాన్ అనేది ప్రత్యేక వేడుకగా మారింది. ఈ సందర్భంగా జిల్లా




కేంద్రంలో మండల మరియు బూత్ స్థాయిలో సమ్మేళనాలు సదస్సులు నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యయనాన్ని స్మరించుకుంటూ స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు స్మారక చిహ్నాలకు నివాళులర్పించి పుష్పాంజలి ఘటించాలి.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు,జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్,బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్,జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి, పట్టణ ప్రధాన ఆముద రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల రంగరాజు,ఉపాధ్యక్షులు గాదాస్ రాజేందర్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేక పోవడం బాధాకరం

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర


మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 11 :
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేక పోవడం బాధాకరమని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర అన్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నాయి ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరం రానున్న రోజుల్లో ప్రభుత్వం గురుకులం పాఠశాలలు మూసివేసి ఆలోచనలు ప్రభుత్వం ఉన్నట్టుంది మెట్పల్లి మండల్ పెద్దాపూర్ గురుకుల పాఠశాలను 10 రోజుల క్రితం విద్యార్థి పాము కాటుకు గురయ్యారు మరియు పది రోజులు గడవక ముందే ఇంకో విద్యార్థి మరణించడం జరిగింది. ఈ ప్రభుత్వం ఇంకా ఎంతమంది చావును కోరుతుందో ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర లేవాలి ఇలాంటి ఘటనలు ముందు ముందు జరగకుండా చూడాలి విద్యార్థుల చావు కారకులైన వారిని సస్పెండ్ చేయాలి అలాగే ఇద్దరు విద్యార్థులకు ప్రభుత్వం నష్టపరిహారం 50 లక్షలు ప్రకటించాలి అలాగే మర ణించిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ



ఉద్యోగం కల్పించాలి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి పరిసర ప్రాంతాల్లో క్లీనింగ్ మరియు పాములు విష పురుగులు తిరుగుతూ ఉంటాయి అన్నారు విద్యార్థులు భయాం దో ళనతో తొలగించేటట్టు తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశం ఏర్పాటు చేయాలి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఇలాంటి ఘటనలు ముందు ముందు జరగకుండా చర్యలు తీసుకోవాలి కోరారు ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు కైతి నిఖిల్ వర్మ పుప్పాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాగి చెంబులో బంగారు ఉంగరం మాయం

### దొంగ బాబాలకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు





వికారాబాద్ ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 11 : వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో దొంగ సాధువులు భోజనం చేసి యజమానికి టోకరా వేశారు. నీవు సమస్యలో ఉన్నావని మంచి జరగాలంటే రాగి చెంబులో చేతికి ఉన్న బంగారం వేయని చెప్పగా యజమాని అలాగే చేశాడు. యజమానిని ఇంట్లోకి పంపించి, వచ్చేసరికి రాగి చెంబుకు తెల్లబట్ట చుట్టాడు. రేపు ఉదయం వరకు చెంబు తెరవద్దని తెలపడంతో అనుమానం వచ్చి యజమాని చెంబు తెరచి చూడగా అందులో రాయి ఉంది. మోసపోయానని గమనించి అరవడంతో చుట్టుప్రక్కల వారు దొంగ సాధువులను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

## భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట




జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 11.జగిత్యాల అర్బన్ కాలనీలో లోక మాత పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదివారం ప్రతిష్టించారు. ఇందులో భాగంగా ముదిరాజుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మ తల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ నివసించే కాలనీ వాసులు తమకు పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం అండ దండలు ఎల్లవేళలా ఉండాలని, కోరిన కోరికలు తీర్చాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐత్రవేణి మల్లయ్య,
యూత్యం శ్రీనివాస్, బొల్లారం స్వామి, యూత్యం రవికుమార్, మధ్యవేణి, అనిల్, యూ సత్యం, అంజలి,మధ్యవేణి భాగ్య, శోభారాణి, కంటే విజయ, తదితరులు పాల్గొన్నారు.